

భీమవరం ఉష్ణోగ్రతలు
గరిష్ఠం : 36.0
కనిష్ఠం : 27.0



ఎన్నికలకు భారీ ఏర్పాట్లు
- జిల్లా ఎస్పీ అజిత వేజెండ్ల

భీమవరం క్రైం : నేడు జరుగనున్న సాధారణ ఎన్నికలకు పటిష్ఠ బందోబస్తు ఏర్పాట్లు చేశామని జిల్లా ఎస్పీ అజిత వేజెండ్ల అన్నారు. జిల్లాలో ఉన్న 1,463 పోలింగ్ బూత్‌ల వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జగరకుండా పారామిలటరీ, టాస్క్‌ఫోర్స్, ఏసీబీ, సీఐడీ బృందాల ద్వారా బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. జిల్లాలో ఉన్న సమస్యాత్మక కేంద్రాల వద్ద వెబ్‌కాస్టింగ్ ద్వారా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామన్నారు. ఇప్పటికే రౌడీ షీటర్లు, అనుమానితులను బైండోవర్ చేశామన్నారు. తాడేపల్లిగూడెం, భీమవరం ప్రాంతాల్లోని కొన్ని కేంద్రాల వద్ద ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామన్నారు. జిల్లాలో బందోబస్తుకు సుమారు 2,500 మంది సిబ్బందిని నియమించినట్టు సమాచారం.

ఓటేద్దాం.. రండి

ఒక్క ఓటుతో ఓ తరం భవిష్యత్తు

- అభివృద్ధికి పట్టం కట్టండి
- ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తిచేసిన అధికారులు
- ఫ్యాన్‌కు ఎదురుగాలి
- కూటమిలో జోష్.. అభ్యర్థుల్లో ధీమా



సార్వత్రిక ఎన్నికలు రానే వచ్చాయి. గెలుపు తీరాన్ని చేరేందుకు అభ్యర్థులు సర్వశక్తులు వడ్డారు. ఎండనకా, వాననకా ప్రచారాలు నిర్వహించారు. ప్రధాన పార్టీలు నువ్వా నేనా అంటూ మూడురోజులుగా ఓటర్లకు నజరానాలు అందించారు. ప్రధాన పోటీ తెలుగుదేశం, జనసేన, బీజేపీ కూటమి, వైసీపీల మధ్యే నెలకొంది. నరసాపురం లోక్‌సభ బరిలో 21 మంది అభ్యర్థులు తలపడుతున్నారు. సోమవారం పోలింగ్‌ను పురస్కరించుకుని ఓటర్ల వంతు వచ్చింది. ఎన్నడూ లేనివిధంగా ఈసారి పరిస్థితులు చూస్తే పోలింగ్ శాతం పెరిగేలా ఉంది. ఓటర్లలో చైతన్యం ప్రస్ఫుటంగా కనిపిస్తుంది. ప్రతి ఒక్కరూ ఓటు వేసేందుకు ఉత్సాహంగా సన్నద్ధమయ్యారు.

(భీమవరం-ఆంధ్రజ్యోతి)

ఈసారి జగన్ మళ్లీ వస్తే ఆస్తులు అమ్ముకోవడమే. రాష్ట్రం విడచిపోవడమే. బతుకు దుర్భరమే. తట్టాబుట్టా సర్దుకుని పోవడమే. ఇక ఏమీ మిగలదు.. ఇలా సామాన్యుడి నుంచి పెద్దల వరకు అందరిదీ ఒకటేమాట. ఎవరిని కదిపినా గత కొంతకాలంగా ఇలాంటి నిట్టూర్పులు, నిరాశలే వినిపిస్తున్నాయి. రెండు దశాబ్దాలు వెనక్కి వెళ్లిపోయామంటూ ఆవేదన కనిపిస్తోంది. అభివృద్ధి లేదు. ఆదాయం లేదు. ఆస్తులు పెరగలేదు. వ్యాపారాలు లేవు. ఉపాధి లేదు. ఉద్యోగం లేదు. రాజధాని లేదు. పోలవరం లేదు. ప్రాజెక్ట్‌లు లేవు. ఇలా చెప్పుకుంటే పోతే ఒకటేమిటి అన్నిరంగాల్లో వెనుకపడ్డాం. ఈక్రమంలో ఇప్పుడు అంతా సంక్షేమంతో పాటు, అభివృద్ధి కావాలంటూ కోరుకుంటున్నారు. చంద్రబాబు, పవన్‌కల్యాణ్, మోదీ త్రయం 'వికసిత్ ఆంధ్రప్రదేశ్-వికసిత్ భారత్' అన్న నినాదం జనం మదిలో చొచ్చుకుపోయింది. గోదావరి జిల్లాలు ఎటువైపు ఉంటే రాష్ట్రమంతా అటే నిలుస్తుందంటూ అంతా విశ్వసిస్తారు. ఇప్పటివరకు అదే జరిగింది. గోదావరి జిల్లాల్లో ఎవరికి మద్దతు ఇస్తే ఆ నాయకత్వమే రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పాటుచేస్తోంది. మార్పుకోసం జిల్లా ప్రజలు ఎదురుచూస్తున్నారు. ఇప్పటివరకు పశ్నించాలంటే భయం. ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాట్లాడాలంటే భయం. పశ్నిస్తే కేసులు. రాష్ట్ర నాయకత్వం నుంచి జిల్లా నాయకులదాకా అంతా నియంతపాలన సాగించారు. వారు చెప్పిందే వేదం. ఇళ్ల కూల్చాలన్నా.. వారిదే పెత్తనం. ఇళ్లు కట్టుకోవాలంటే వారినే ప్రసన్నం చేసుకోవాలి. చేతులు కట్టుకుని వారి ముందు నిలబడాలి. అధికార పార్టీ నేతల ఆశీస్సులుంటేనే నిర్మాణాలు చేపట్టాలి. లేదంటే అంతే సంగతులు. జిల్లా కేంద్రమైన భీమవరంలో గత ఐదేళ్లుగా ఒక్క అపార్ట్‌మెంట్ నిర్మాణం కాలేదు. జిల్లాలో అన్ని పట్టణాల్లోనూ ఇదే దుస్థితి. నిర్మిస్తే అమ్ముడు పోతాయన్న గ్యారెంటీ లేదు. కొనుగోలు చేస్తే రుణం తీర్చే మార్గం కానరావడం లేదు. దీనివల్ల వేలాదిమందికి ఉపాధి లేకుండా పోయింది. ఇలా చెప్పుకుంటే అన్ని రంగాలు దెబ్బతిన్నాయి. వరినుంచి ఆక్వారంగం దాకా అంతా కుదేలయ్యాయి. అన్నీ మళ్లీ చక్కదిద్దుకోవాలంటే మార్పు రావాల్సిందేనని జనం కోరుకుంటున్నారు. అది నెరవేరాలంటే జనం చేతిలో ఉన్న ఆయుధం ఓటు ఒక్కటే. ఒక్క ఓటు భవిష్యత్తు మారుస్తుంది. రాష్ట్ర దిశ, దశ మారుతుంది. ఆలోచించి ప్రతి ఒక్కరూ ఓటేయండి. ఇప్పటికే ఓటు హక్కు వినియోగించుకోవాలంటూ అనేక సంస్థలు అవగాహన కల్పించాయి. గడిచిన ఐదేళ్లలో ఏ ఒక్క వర్గం సంతోషంగా లేదు. ఒక్క చాన్స్ అంటూ వైసీపీ అధికారం చేజిక్కించుకుని ప్రజలకు చుక్కలు చూపించింది. మళ్లీ తప్పు చేస్తే భవిష్యత్తు శూన్యం అంటూ ఆలోచనాపరులు స్పష్టం చేస్తున్నారు.

ఓట్ల పండగకు ప్రవాసాంధ్రుల రాక

ఓట్లు వేసేందుకు ఎన్నడూలేని విధంగా ఈసారి ప్రవాసాంధ్రులు విచ్చేశారు. రైళ్లు, బస్సులన్నీ కిటకిటలాడాయి. ముందరోజే వారంతా ఇళ్లకు చేరుకున్నారు. హైదరాబాద్‌నుంచి నేరుగా కార్లలోనూ వందలాది మంది జిల్లాకు తరలివచ్చారు. వారంతా రాష్ట్రాభివృద్ధిని కాంక్షిస్తున్నారు. అందుకోసమే ఈసారి అంతా నెలరోజులు ముందుగానే టిక్కెట్లు బుక్ చేసుకున్నారు. ప్రతి నియోజక వర్గానికి కనిష్టంగా రెండు వేలనుంచి గరిష్టంగా నాలుగు వేల మంది వరకు ప్రవాసాంధ్రులు తరలివచ్చారు. ఎన్ఆర్ఐలు సొంత ఊరుబాట పట్టారు.

జిల్లాలో 14,72,923 ఓటర్లు

జిల్లాలో మొత్తం 10,233 మంది సిబ్బంది, 1,700 మంది పోలీసులు, పది కంపెనీల కేంద్ర పోలీసు బలగాలు, రాష్ట్ర బలగాలు రెండు ప్లాటూన్లు, 1200 మంది ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్, ఎక్స్‌సర్వీస్ మెన్, రిటైర్డు ఉద్యోగులు ఎన్నికల నిర్వహణలో భాగస్వాములయ్యారు. జిల్లాలో మొత్తం 14లక్షల 72వేల 923 మంది ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. పురుషులు 7,21,532 మంది మహిళలు 7,51,313, ఇతరులు 78 మంది ఉన్నారు.

ఈరోజే కీలకం

జిల్లా ప్రజలకు ఈరోజే కీలకం. ఒక్క ఓటుతో జిల్లా రూపురేఖలు మారిపోనున్నాయి. అభివృద్ధికి బాటలు పడనున్నాయి. సంక్షేమంతోపాటు, అభివృద్ధి జోడెద్దులుగా పరుగులు తీయాలి. అది కావాలంటే సోమవారం ప్రజలు వేసే ఓటే ప్రధానం కానుంది. జిల్లాలో 30వేల మంది యువ ఓటర్లు చేరారు. దాదాపు 14.50 లక్షల మంది తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు.

బూత్ ఏజెంట్‌ల ఖరారు

బూత్ ఏజెంట్‌లను పార్టీలు ఖరారు చేసుకున్నాయి. ఈసారి కూటమి అభ్యర్థులంతా ప్రణాళికల్లో ముందున్నారు. బూత్ స్థాయిలోనూ వ్యయప్రయాసలకోర్చి ఏర్పాట్లు పూర్తి చేసుకున్నారు. అధికార పార్టీ ఈసారి మద్యం బాటిళ్లను డంప్ చేసింది. అధికారాన్ని అడ్డం పెట్టుకుని మద్యం రప్పించుకుంది. గ్రామాలకు, పట్టణాల్లో వార్డులకు పంపిణీ చేసింది. రెండు రోజులుగా ప్రధాన పార్టీ అభ్యర్థులు ఏజెంట్‌ల ఖరారులో తలమునకలయ్యారు.

డబ్బుపైనే వైసీపీ ఆశలు

జిల్లాలో అధిక నగదు పంపిణీలో వైసీపీ కాస్త పైచేయిగా నిలిచింది. తాడేపల్లిగూడెం, తణుకు, ఆచంట, నరసాపురంలో వైసీపీ అభ్యర్థులు తాయిలాలు అందజేశారు. వాటిపైనే ఇప్పుడు ఆశలు పెట్టుకున్నారు. కానీ ప్రజా వ్యతిరేకతతో సొమ్ములతో ఎదుర్కోవాలన్న వ్యూహంతో ముందుకు వెళ్లారు. కూటమి అభ్యర్థుల కంటే అధికంగా కానుకలు సమర్పించారు. ఓటర్లలో మార్పులేదన్న సమాచారం రావడంతో డీలా పడిపోయారు.




ఈవీఎం మిషన్‌తో అధికారిణి, భీమవరంలో ఏర్పాట్లు పరిశీలిస్తున్న కలెక్టర్



భీమవరంలో పోలింగ్ సామగ్రిని పరిశీలిస్తున్న ఎన్నికల సిబ్బంది

పోలింగ్‌కు సర్వం సన్నద్ధం

- జిల్లాలో 1,463 పోలింగ్ కేంద్రాలు
- కొంతసేపు ఇబ్బంది పెట్టిన వర్షం

భీమవరం టౌన్, మే 12 : జిల్లాలో పోలింగ్‌కు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తిచేశామని రాజకీయ పార్టీలు, ప్రజలు ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు సహకరించాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ కోరారు. ఎస్ఆర్‌కేఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన భీమవరం, ఉండి నియోజకవర్గాల డిస్ట్రిబ్యూషన్ సెంటర్ల నుంచి సెక్టార్ల వారీగా ఈవీఎంలు, పోలింగ్ సామగ్రి పంపిణీ, తదితర ఏర్పాట్లను ఆయన స్వయంగా పర్యవేక్షించారు. సోమవారం జరగనున్న ఎన్నికల నిర్వహణకు సామగ్రి తరలింపు పూర్తయింది. ఆదివారం ఉదయం నుంచి ఎన్నికల విధులలో ఉన్న అధికారులు, సిబ్బంది ఎన్నికల సామగ్రి పంపిణీ కేంద్రాలకు చేరుకున్నారు. తమకు ఎక్కడ నియామకం జరిగిందో తెలుసుకుని నియామక పత్రాలు అందుకోవడం, అనంతరం తమ పోలింగ్ కేంద్రాలకు సంబంధించిన సామగ్రిని స్వీకరించారు. ఆచంటలో 19 సెక్టార్లు, పాలకొల్లులో 21 సెక్టార్లు, నరసాపురంలో 16 సెక్టార్లు, భీమవరంలో 21 సెక్టార్లు, ఉండిలో 22 సెక్టార్లు, తణుకులో 23 సెక్టార్లు, తాడేపల్లిగూడెంలో 18 సెక్టార్లు ఏర్పాటు చేశారు. 1,463 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఎన్నికల సామగ్రి పంపిణీకి నియోజకవర్గాల వారీగా డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను ఆచంట ఎంవీఆర్ గవర్నమెంట్ జూనియర్ కాలేజీ, పాలకొల్లు ఏఎస్ఎన్ఎం డిగ్రీ కాలేజ్, నరసాపురం వైఎన్ కాలేజ్, భీమవరం, ఉండి ఎస్ఆర్‌కేఆర్ ఇంజనీరింగ్ కాలేజ్, తణుకు జడ్పీహెచ్ఎస్ బాయ్స్ హైస్కూల్, తాడేపల్లిగూడెం జడ్పీ హెచ్ఎస్ హైస్కూల్‌లో ఏర్పాటు చేశారు. నియోజకవర్గాలలో ఏర్పాటుచేసిన ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రాల వద్ద ఈవీఎంల పంపిణీ ప్రక్రియను విజయవంతంగా పూర్తిచేశారు. జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లోనూ సిబ్బంది పోలింగ్ కేంద్రాలకు తరలివెళ్లారు. బస్సుల్లో వారిని సురక్షితంగా గమ్య స్థానాలకు పంపారు. ప్రతి పోలింగ్ కేంద్రంలోనూ ఆరుగురు సిబ్బందిని నియమించారు. పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేశారు. ఆదివారం మధ్యాహ్నం వర్షం కురవడంతో సామగ్రి, సిబ్బంది తరలింపుకోసం కాస్త అంతరాయం ఏర్పడింది. వర్షం తగ్గిన తర్వాత కేంద్రాలకు పంపారు.

పర్యవేక్షణ అధికారులు ఇలా..

జిల్లా కలెక్టర్, నరసాపురం పార్లమెంటరీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి సుమిత్‌కుమార్ జిల్లావ్యాప్తంగా పర్యవేక్షణ చేశారు. జిల్లా జాయింట్ కలెక్టర్, ఉండి అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి ప్రవీణ్ ఆదిత్య, ఏపీ టూరిజం ఆర్‌జేడీ, ఆచంట నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి వి.స్వామినాయుడు, పాలకొల్లు రిటర్నింగ్ అధికారి బి.శివన్నారాయణరెడ్డి, నరసాపురం సబ్ కలెక్టర్, రిటర్నింగ్ అధికారి ఎం.అచ్యుత్ అంబరీష్, భీమవరం ఆర్డీవో, రిటర్నింగ్ అధికారి కె.శ్రీనివాసులురాజు, తణుకు మునిసిపల్ కమిషనర్, రిటర్నింగ్ అధికారి బి.వెంకటరమణ, తాడేపల్లిగూడెం ఆర్డీవో, రిటర్నింగ్ అధికారి కె.చెన్నయ్య తమ నియోజకవర్గాలలో పర్యవేక్షణ చేసి అన్నీసజావుగా ఏర్పాటు చేశారు. సిబ్బందికి అల్పాహారం, మధ్యాహ్న భోజన ఏర్పాట్లను చేశారు. భీమవరం నియోజకవర్గంలో భోజనాల విషయంలో పర్యవేక్షణ లోపంతో అధికారులు, సిబ్బంది ఇబ్బందులు పడ్డారు. సోమవారం ఉదయం పోలింగ్ ఏజెంట్ల సమక్షంలో నమూనా ఓటింగ్ నిర్వహించి ఏడు గంటలకు పోలింగ్ ప్రక్రియ ప్రారంభిస్తారు.



భవిష్యత్‌కే ఓటు

• ఉపాధి.. అభివృద్ధి కావాలి • ఎన్నికలపై స్పష్టతతో ఉన్న యువత

భీమవరం రూరల్/తాడేపల్లిగూడెం రూరల్, మే 12: యువత భవితకు ఈ ఎన్నికలు కీలకంగా మారనున్నాయి. వైసీపీ ప్రభుత్వం హయాంలో యువత ఎక్కువ నష్టపోయారు. ఉద్యోగ అవకాశాలు క్షీణించాయి. ఉన్నత చదువులకు దూరం అయ్యారు. ఫీజు రియంబర్స్‌మెంట్ సకాలంలో అందక, ఏడాది పాటు పెండింగ్‌తో విద్యార్థులు అల్లాడారు. ప్రభుత్వ ఉద్యోగ నోటిఫికేషన్‌లు లేవు, ప్రైవేటు ఉద్యోగాల కోసం ఇతర రాష్ట్రాలు, దేశాలకు వలస బాటపట్టారు. రాష్ట్ర రాజధానిలో ఉద్యోగం చేద్దామనుకుంటే రాజధాని లేకుండా పాలకులు ఐదేళ్లు గడిపేశారు. ఐదేళ్లుగా పూర్తి నైరాశ్యంలో ఉన్న యువత ఎన్నికలను తమ భవిష్యత్ మార్గంగా మలచుకోవాలనుకుంటున్నారు. ఓటు ఆయుధంతో వారి భవిష్యత్‌ను వారే తీర్చిదిద్దుతామంటున్నారు. కొత్తగా ఓటు హక్కు వచ్చిన యువతను పలకరిస్తే నెలకు 20 కేజీల బియ్యం ఇస్తామంటున్నారు కానీ 20 ఏళ్ల భవిష్యత్‌పై భరోసా ఇవ్వడం లేదన్నారు. మెరుగైన ఉన్నత విద్య, ఉద్యోగావకాశాలు కల్పించే పాలకులనే ఎన్నుకుంటామని స్పష్టం చేస్తున్నారు. కొత్తగా ఓటు హక్కు వచ్చిన యువకులు ఎక్కువ మంది అభివృద్ధి కావాలంటూ ఎన్నికల ప్రచారంలో కూటమి జెండాలు పట్టుకుని తిరగడం గమనార్హం. ఇప్పుడు వారి ఓటు అనే ఆయుధంతో అదే పంథా కొనసాగించే పనిలో పడ్డారు. ఉన్నత చదువుల సంబంధించి ఫీజు రియంబర్స్‌మెంట్‌కు ఐదేళ్లలో రూ.250 కోట్లు ఎగనామంతో వైసీపీ ప్రభుత్వం వేల మంది విద్యార్థులకు ఉన్నత చదువులను దూరం చేసింది. యువత మంచి భవిష్యత్‌కు ఓటేస్తామంటున్నారు.

ఐదేళ్లుగా అభివృద్ధి లేదు



రాష్ట్రం అభివృద్ధితోనే నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు ఉంటాయి. ఐదేళ్లుగా అభివృద్ధి కుంటుబడింది. నిరుద్యోగులు పెరిగిపోయారు. ఉపాధి అవకాశాలు కల్పించాలి. అందుకే రాష్ట్ర అభివృద్ధి కోసం ఎదురు చూస్తున్నాం.

ఐ.రాము, వీరవాసరం మండలం

యువతకు ఉపాధి కల్పించాలి



ఉపాధి కల్పనపై ప్రభుత్వం దృష్టి పెట్టాలి. ఐదేళ్లలో ఉన్న ఉపాధి అవకాశాలు వెనక్కి వెళ్లిపోయాయి. అందుకే యువత రాష్ట్రం అభివృద్ధి కోసం ఎదురు చూస్తున్నారు. అమరావతి అభివృద్ధి లేకపోవడం వలన ఉపాధి యువతకు కరువైంది.

బి.బాబ్జి, వీరవాసరం మండలం

మేం కోరుకునేది ఉద్యోగం



రాష్ట్ర అభివృద్ధి ముందుకు సాగాలి. అభివృద్ధి లేక నిరుద్యోగుల సంఖ్య పెరిగిపోతుంది. యువత కోరుకునేది ఉద్యోగాలు. రాష్ట్రంలోనే మంచి ఉద్యోగం చేయాలనుకుంటున్నాం. ఉపాధి లేక యువత చాలా ఇబ్బందిపడుతున్నారు.

పి.అరుణ్, భీమవరం మండలం

బీటెక్ చేస్తే.. రాష్ట్రం దాటాల్సిందే



నేను బీటెక్ పూర్తిచేశాను. మేం ఉద్యోగాల కోసం పరుగులు పెడుతున్నాం. రాష్ట్రంలో ఎలాంటి సాఫ్ట్‌వేర్ కంపెనీలు లేకపోవడంతో మా స్నేహితులంతా హైదరాబాద్, బెంగళూరు తదితర నగరాలకు పరుగులు పెట్టాల్సివస్తోంది.

కె.సిరి, తాడేపల్లిగూడెం

ఉద్యోగాల ఊసే లేదు



డిగ్రీ పూర్తి చేశాను. ప్రభుత్వోద్యోగాల ఊసేలేదు. ఏదో సచివాలయ ఉద్యోగాలు తీసేశాం అని చెప్పుకుంటున్న ప్రభుత్వ పెద్దలకు చిత్తశుద్ధి లేదు. మళ్లి జగన్ ప్రభుత్వం వస్తే మేం కూడా వలంటీర్‌ల పోస్టులకు దరఖాస్తు చేసుకోవాల్సిందే.

అయితం చంద్రశేఖర్, రావిపాడు

కనీసం అప్రంటిస్ కూడా లేదు



ఐటీఐ పూర్తి చేసి ఏడాదైంది. మాకు కనీసం అప్రంటీస్ అవకాశం కూడా లేక కూలి పనులు చేసుకోవాల్సి వస్తుంది. మా స్నేహితులంతా హైదరాబాద్ వెళ్లిపోయారు. జగన్ మళ్లి వస్తే నేను కూడా ఉన్న ఊరిని వదిలి బయటకు వెళ్లిపోవాల్సిన పరిస్థితి.

టి.మధుశ్రీ గణేష్, తాడేపల్లిగూడెం



ఆమె తీర్పు ఎటు..

• సాధికారత దిశగా మహిళలు • సూపర్ సిక్స్ కొడతామంటున్న నారీమణులు

భీమవరం టౌన్/పెంటపాడు, మే 12: ఎన్నికల్లో ఆమె ఓటు ఎటు.. జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో మహిళల ఓట్లు అధికంగా ఉండడంతో అందరూ వారి పైనే దృష్టి సారించారు. ఇల్లు చక్కదిద్దాలన్నా.. సమాజ అభివృద్ధికి ఆమె పాత్ర కీలకం. ప్రస్తుత ఎన్నికల్లో అభ్యర్థుల విజయంలో కూడా ఆమే కీలకం. అంత ప్రాధాన్యం ఉన్న మహిళలకు పాలకులు ఒరగబెట్టిందేమిటి అన్ని ప్రశ్నిస్తున్నారు. ఐదేళ్ల నిరీక్షణ అనంతరం నిర్ణయాధికారం ఆమె చేతికి వచ్చింది. జిల్లా అంతా మహిళల్లో ఒకటే చర్చ మార్పు రావాలి, మార్పు కావాలి. అభివృద్ధి జరగాలి, ఆదాయం పెరగాలి, పిల్లల భవిష్యత్ బాగుపడాలి. అందరి మహిళల్లో ఇదే ఆలోచన. కుటుంబాన్ని నడిపే మహిళ నుంచి విద్యాబుద్ధులు నేర్పే ఉపాధ్యాయురాలు, సేవలందించే ఉద్యోగినీ ఇలా అందరూ మార్పు కోరుకొంటున్నారు. జిల్లాలో మొత్తం 7,51,313 మంది మహిళా ఓటర్లు ఉన్నారు. వారి పాత్రే ఈ ఎన్నికలల్లో కీలకం కానుంది. అభివృద్ధిని కాంక్షిస్తున్న వారంతా మార్పు వైపే అడుగులు వేస్తున్నారు. సంక్షేమంతోపాటు అభివృద్ధిని ఆకాంక్షిస్తున్నారు. తెలుగుదేశం కూటమి మేనిఫెస్టోలో మహిళలకు ప్రాధాన్యం ఇచ్చింది. సంక్షేమ పథకాలతోపాటు అభివృద్ధిని ఆకాంక్షిస్తున్నారు. ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత గ్యాస్ సిలిండర్లు, నెలకు రూ.1500 పారితోషికం వంటి పథకాలపై మహిళలు దృష్టి సారించారు. స్వయం ఉపాధి, డ్వాక్రా మహిళలకు రూ.10 లక్షల వరకు వడ్డీలేని రుణాలపై వారిలో ఆసక్తి నెలకొంది. ఈ దిశగా మహిళలు నిర్ణయాధికారం తీసుకోనున్నారు. ఎన్నికల్లో మహిళలు కూటమి వైపు అడుగు వేయనున్నారు.

సంక్షేమం, అభివృద్ధి జతగా ఉండాలి



రాష్ట్రంలో సంక్షేమం తోపాటు అభివృద్ధి ఉండాలి. నేడు ఈ రెండు కనిపించడం లేదు. ఈసారి రెండింటికి ప్రాధాన్యం ఇచ్చే పార్టీ అధికారంలోకి రావాలని కోరుకుంటున్నాను. రానున్న రోజుల్లో యువతకు ఈ అభివృద్ధిఎంతో దోహదపడుతుంది.

యామిజాల ప్రశాంకిత, భీమవరం

గ్రామాభివృద్ధి ప్రధానం



గ్రామాలు అభివృద్ధి సాధిస్తేనే రాష్ట్ర పురోభివృద్ధి సాధ్యం. కాబట్టి మహిళా అభివృద్ధితోపాటు, సంక్షేమాన్ని జతగా అమలు చేయవలసి ఉంది. పాలకులు మహిళా సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకోవాలి. రాష్ట్రం మరింత అభివృద్ధికి అవకాశం ఉంది.

వాడపల్లి సుజాత, పాలకోడేరు

మహిళాభ్యున్నతికి ప్రాధాన్యం ఇవ్వాలి



మహిళా అభ్యున్నతితోపాటు, రాష్ట్రాభివృద్ధికి ప్రాధాన్యం ఉండాలి. యువతకు ఉద్యోగావకాశాలు కల్పించేవిధంగా ప్రభుత్వం కృషి చేయాలి. గ్రామీణ, పట్టణ మహిళలకు మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పించాలి.

సాపాటి నాగమణి, భీమవరం

పెరిగిన ఖర్చులతో ఇబ్బందులు



ఇంటి ఖర్చుల విపరీతంగా పెరిగిపోయాయి. ఆదాయం మాత్రం అక్కడే ఉంది. ప్రజలకు నిత్యం అవసమయ్యే సరుకుల ఖర్చులు తగ్గాలి. ఇంటి ఆదాయం పెరగాలి. అటువంటి పరిపాలన సాగించిన వారికే ఈ సారి మా ఓటు వేస్తాం

వెలగల కాశీఅన్నపూర్ణ, పెంటపాడు

ఆదాయం సరిపోవడం లేదు



ఆదాయం సరిపోక ఇల్లు ఎలా గడుస్తుందని ఇబ్బంది పడుతున్నాం. ప్రతీ వస్తువు ధర రెండింతలు పెరిగింది. పేద, మధ్యతరగతి ప్రజలం చాలా ఇబ్బంది పడుతున్నాం. కుటుంబ ఆదాయం పెంచి ప్రజలకు అవసరమయ్యే ఖర్చులు తగ్గించాలి.

కర్రి రత్నకుమారి, పెంటపాడు

సమర్థ నాయకుడు రావాలి



రాష్ట్రాన్ని సమర్థవంతంగా పాలించే నాయకుడు కావాలి. అప్పుడే ప్రజలు బాగుంటారు. రాష్ట్రం కూడా అభివృద్ధి చెందుతుంది. ఐదేళ్లుగా నిత్యావసరాలు, పెట్రోల్, డీజిల్ ధరలు విపరీతంగా పెరిగాయి. మా కష్టాలు తీర్చే వారికే ఓటు వేస్తాం.

నల్లమిల్లి సూర్యప్రభ, పెంటపాడు

ఓటేస్తారా..

ఈ పత్రాలలో ఏదైనా తీసుకెళ్లండి



పోలింగ్ రోజు ప్రతి ఓటరు విధిగా వ్యక్తిగత గుర్తింపు కార్డు తీసుకువెళ్లాలి. లేకుంటే ఎన్నికల అధికారులు ఓటును తిరస్కరించే అవకాశం ఉంది. ఓటరు అందుబాటులో ఉన్న గుర్తింపు కార్డును తీసుకువెళితే కుదరదు. ఎన్నికల సంఘం 11 రకాల గుర్తింపు కార్డులు మాత్రమే ఎన్నికల అధికారులు పరిగణనలోకి తీసుకుంటారు. ఓటరు ఫోటో గుర్తింపు కార్డు, పాస్‌పోర్టు, డ్రైవింగ్ లైసెన్సు, సర్వీసు గుర్తింపుకార్డు (కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పీఎస్‌యూలు, పబ్లిక్ లిమిటెడ్ కంపెనీలు తమ ఉద్యోగులకు జారీ చేసినవి), పాస్‌బుక్ (ఫోటోతోపాటు బ్యాంక్, పోస్టాఫీస్ జారీ చేసినవి), పాన్‌కార్డు, ఆధార్‌కార్డు, స్మార్ట్‌కార్డు (కార్మిక మంత్రిత్వ శాఖ పథకంలో జారీచేసినవి), ఉపాధి జాబ్ కార్డు, ఆరోగ్యబీమా స్మార్ట్‌కార్డు, ఫోటో పింఛన్ పత్రం, అధికారిక గుర్తింపుకార్డు (ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు జారీ చేసినవి)

ఓటేస్తున్నారా..

ఈ జాగ్రత్తలు తీసుకోండి

ఓటు వేయడానికి పోలింగ్ కేంద్రం వద్ద లైన్‌లో నిలబడాలి. ఎన్నికల నిబంధనలు పాటించాలి. ఓటు సేటప్పుడు పోలింగ్ కేంద్రంలో వీడియో చిత్రీకరణ, ఫొటోలు తీయటం నిషేధం. ఇది రహస్య ఓటింగ్ విధానానికి విరుద్ధం. పోలింగ్ కేంద్రంలోకి అభ్యర్థితోపాటు గన్‌మెన్‌కు అనుమతి లేదు. గన్‌మెన్ తన ఆయుధాన్ని బయట పోలీసులకు అప్పగించి ఓటు వేసేందుకు వెళ్లవచ్చు. పోలింగ్ కేంద్రం వద్ద 144 సెక్షన్‌కు సంబంధించిన నిబంధనలు అందరూ పాటించాలి.

ఓటేశారా..

బీప్ శబ్దం గమనించండి

ఓటర్లు పోలింగ్‌బూత్‌లో ఈవీఎం బటన్ నొక్కి, శబ్దం గమనించాలి. శబ్దం రాకుంటే ఓటు దుర్వినియోగమైనట్లు. ఓటర్లు ఈవీఎం శబ్దం గమనించాలి. అనుమానం ఉంటే అధికారుల దృష్టికి తీసుకెళ్లాలి.

పోలింగ్ బూత్‌లో ముగ్గురు అధికారులు ఉంటారు.

మొదటి అధికారి మన వివరాలను పరిశీలించి ఒక స్లిప్ ఇస్తారు.

రెండో వారు ఓటరు సంతకం తీసుకుంటారు.

మూడో వారు ఓటరు చేతి వేలికి ఇంక్ మార్కు వేస్తారు.

ఈ అధికారి వద్దే ఈవీఎం మాస్టర్ కంట్రోల్ యూనిట్ ఉంటుంది. అదినొక్కినప్పుడే ఈవీఎం ఏక్టివేట్ అవుతుంది. ఈవీఎంలో నచ్చిన అభ్యర్థికి ఓటు వేయాలి. బటన్ నొక్కినప్పుడు ఒక శబ్దం వస్తుంది. వెంటనే పక్కనే ఉన్న వీవీప్యాట్‌లో ఓటు వేసిన అభ్యర్థి పేరు, పార్టీ వివరాలు కనిపిస్తాయి. బటన్ నొక్కినప్పుడు శబ్దం రాకపోతే ఓటు పడలేదని అర్థం. మూడో అధికారి ఈవీఎం మోనిటర్ కంట్రోల్ యూనిట్ ఏక్టివేట్ చేయలేదని, వెంటనే ప్రశ్నించాలి. ఏమైనా తేడా గుర్తిస్తే మాక్‌పోల్ స్లిప్ ద్వారా ఫిర్యాదు నమోదు చేయాలి.

అభ్యర్థులు నచ్చలేదా..

నోటా ఉంది

ఎన్నికల్లో పోటీచేసిన అభ్యర్థులు ఎవరూ నచ్చకపోతే ఓటర్లు ఓటును మురగబెట్టుకోవాల్సిన పని లేదు. నోటాకు ఓటేయవచ్చు. ఈవీఎంలలో అభ్యర్థుల పేర్లు, ఎన్నికల గుర్తులు తరువాత చివరిలో నోటా ఉంటుంది. అభ్యర్థులను ఇష్టపడని వారు తన ఓటును నోటాకి నొక్కవచ్చు. దీంతో పోలింగ్‌శాతం కూడా పెరిగినట్లు ఉంటుందన్నది ఎన్నికల సంఘం అభిప్రాయం కూడా. చాలాచోట్ల గతంలో పోటీచేసిన స్వతంత్ర అభ్యర్థులకంటే నోటాకే ఎక్కువ ఓట్లు వచ్చాయి కూడా. అందుకే ఓటర్లకు ఓటుహక్కును సద్వినియోగం చేసుకునే విధంగా ఎన్నికల సంఘం నోటాను ప్రవేశపెట్టింది.

144 సెక్షన్..

భద్రతా చర్యలు గమనించాలి

ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు 144సెక్షన్ అమలు చేస్తారు. సీఆర్‌పీసీ 144 సెక్షన్ క్రింద ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్‌కు విస్తృత అధికారాలు కల్పించారు. శాంతిభద్రతలను అదుపు చేసేందుకు ఈ సెక్షన్ అమలు చేస్తారు. పోలింగ్ కేంద్రాల 144 సెక్షన్ అమలులో ఉంటుంది. పోలింగ్ కేంద్రాలకు 100 మీటర్ల లోపు ఎవరూ ఉండకూడదు. ఓటు వేయడానికి వచ్చిన వారు మాత్రమే పోలింగ్ బూత్ వద్ద లైన్‌లో నిలబడాలి. గుంపుగా ఉండకూడదు. లైన్ వద్ద అభ్యర్థుల తరపువారు కాని, ఓటర్లు కానీ ఏవిధమైన ప్రచారం చేయడకూడదు. గుర్తులు చూపకూడదు.



భీమవరంలో పోలింగ్ సామగ్రితో సిబ్బంది





భీమవరం, ఏలూరులో పోలింగ్ సామగ్రి పంపిణీ కేంద్రాల నుంచి ఈవీఎం, వీవీ ప్యాట్‌లతో సిబ్బంది

నేడే పోలింగ్

ఉమ్మడి జిల్లాలో పోలింగ్ నిర్వహణకు అవసరమైన సామగ్రితో అధికారులు ఆదివారం సంబంధిత పోలింగ్ కేంద్రాలకు బయల్దేరారు. ఏలూరులో పోలింగ్ సామగ్రి పంపిణీ కేంద్రంలో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రసన్న వెంకటేష్, భీమవరంలో పశ్చిమ గోదావరి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సుమిత్‌కుమార్ గాంధీ పలు సూచనలు ఇచ్చారు. సెక్టార్ వారీగా ఏర్పాటు చేసిన కౌంటర్ల వద్దకు వెళ్లి ఎన్నికల సామాగ్రి తీసుకునే విధానాన్ని, హెల్ప్‌డెస్క్ పనితీరును వారు పరిశీలించారు. పీవోలు, ఏపీవోలకు అందించిన శిక్షణా కార్యక్రమంలో పేర్కొన్న అంశాలును తు.చ తప్పకుండా పాటించాలని పోలింగ్ సిబ్బందికి కలెక్టర్ సూచించారు. **- భీమవరం టౌన్, ఏలూరు సిటీ**



ఏలూరులో కూరలు లేక సిబ్బంది పడేసిన భోజనం ప్లేట్లు

పోలింగ్ ముందు రోజే కడుపు కాలింది

పోలింగ్ ముందురోజే సిబ్బంది కడుపు కాలింది. ఏలూరు కోటదిబ్బలో పోలింగ్ సామగ్రి పంపిణీ కేంద్రం వద్ద సిబ్బందికి ఏర్పాటు చేసిన భోజనంలో కూరలు లేకపోవడంతో సిబ్బంది భోజనం ప్లేట్లను వదిలేసి కాలే కడుపుతో పోలింగ్ కేంద్రాలకు బయలుదేరారు. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రసన్న వెంకటేశ్ పరిశీలించినా చివరికి ఇదే పరిస్థితి. పశ్చిమగోదావరి జిల్లాలో సజావుగా భోజన ఏర్పాట్లు చేశారు. **- ఏలూరు టౌన్, సిటీ, భీమవరం టౌన్**



ఏలూరులో పోలింగ్ సామగ్రి పంపిణీ కేంద్రం వద్ద భోజనం



భీమవరంలో పోలింగ్ సిబ్బందికి భోజన ఏర్పాట్లు



ఏలూరులో పోలింగ్ సామగ్రితో సిబ్బంది



పశ్చిమలో పోలింగ్ కేంద్రాలకు వెళుతున్న సిబ్బంది



భీమవరంలో ట్రైనీ ఎస్పీలకు సూచనలిస్తున్న ఆర్డీవో



ఏలూరులో పోలింగ్ సామగ్రి పంపిణీ కేంద్రం





భీమవరం, ఏలూరు నుంచి సంబంధిత పోలింగ్ కేంద్రాలకు బస్సులు ఎక్కుతున్న సిబ్బంది



ఈవీఎంలు, వీవీప్యాట్‌లతో రడీగా ఉన్న సిబ్బంది

నేడే పోల్ డే

ఎదురు చూసిన రోజు రానే వచ్చింది.. నెల రోజులుగా అభ్యర్థులు కంటిమీద కునుకు లేకుండా తిరిగారు.. ఇప్పుడు ఓటర్ల వంతు వచ్చింది.. బరిలో నిలిచిన అభ్యర్థుల్లో సమర్థుడిని ఎన్నుకునే తరుణం ఇదే..



ఎన్నికల బరిలో ఉన్నది వీరే

నరసాపురం పార్లమెంట్ - 21




భూపతిరాజు శ్రీనివాస వర్మ (బీజేపీ)
గూడూరి ఉమాబాల(వైసీపీ)
బ్రహ్మానందరావు నాయుడు (కాంగ్రెస్)

- సిర్రా రాజు - బీఎస్పీ
- ఓలేటి నాగేంద్ర కృష్ణ-జై భీమ్‌రావ్ భారత్ పార్టీ
- పూర్ణిమ గంజి - రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా
- లీలా రామనరేంద్ర మన్నె పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా
- అడబాల శివ - స్వతంత్ర
- అద్దేపల్లి వెంకట సుబ్బారావు - స్వతంత్ర
- ఆదినారాయణ దుప్పనపూడి - స్వతంత్ర
- ఆనంద్ చందులాల్ జాస్తి - స్వతంత్ర
- ఉందుర్తి ప్రసన్న కుమార్ - స్వతంత్ర
- కేత శ్రీను - స్వతంత్ర
- గేదెల లక్ష్మణరావు - స్వతంత్ర
- గొట్టుముక్కల శివాజీ - స్వతంత్ర
- నల్లి రాజేష్ - స్వతంత్ర
- బలగం నాయకర్ - స్వతంత్ర
- మేడపాటి వరహాలరెడ్డి -స్వతంత్ర
- .రామ దుర్గాప్రసాద్ తోలేటి - స్వతంత్ర
- రుక్మిణి - స్వతంత్ర
- శేఖర్‌బాబు అద్దంకి - స్వతంత్ర

మొత్తం ఓటర్లు : 14,72,923
పురుషులు : 7,21,,532
మహిళలు : 7,51,313



ఉండి - 13



కనుమూరు రఘురామకృష్ణరాజు (టీడీపీ)
పెన్మెత్స లక్ష్మీనరసింహరాజు (వైసీపీ)
వేగేశ్న గోపాలకృష్ణంరాజు (కాంగ్రెస్)

- మల్లిపూడి షర్మిల -బీఎస్పీ
- అల్లూరి సతీష్‌చంద్రకుమార్ - పిరమిడ్ పార్టీ
- కడియం సూరిబాబు- నేషనలిస్ట్ జనశక్తి
- ముదుండి రవివర్మ - అఖిల భారతీయ జనసంఘ్
- పెన్మెత్స శివరామరాజు- నీతి నిజాయితీ పార్టీ
- వేటుకూరి వెంకట శివరామరాజు- ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్
- కూనపరాజు వెంకటకృష్ణంరాజు- స్వతంత్ర
- దిడ్ల ప్రేమ్‌కుమార్- స్వతంత్ర
- గాజుల శివ - స్వతంత్ర
- దండు సతీష్‌రాజు- స్వతంత్ర

మొత్తం ఓటర్లు : 2,24,725
పురుషులు : 1,10,146
మహిళలు : 1,14,577

భీమవరం - 15



పులపర్తి రామాంజనేయులు (జనసేన)
గ్రంధి శ్రీనివాస్ (వైసీపీ)
అంకెం సీతారాం (కాంగ్రెస్)

- బుగ్గే రేచర్ల - బీఎస్పీ
- అల్లూరి శ్రీనివాసరాజు -పిరమిడ్ పార్టీ
- కడియం రామాంజనేయులు -జాతీయ జనసేన
- దండు శ్రీనివాసరాజు -ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్
- వడ్డి కాసులు -భారత చైతన్య యువజన పార్టీ
- రామాంజనేయులు - నవరంగ్ కాంగ్రెస్ పార్టీ
- బస్వానీపవన్ కుమార్ - జై బీమ్ రావ్ భారత్ పార్టీ
- ఏడుకొండలు - స్వతంత్ర
- గుగ్గిలపు రామకృష్ణ - స్వతంత్ర
- చమకూరి కుమారి - స్వతంత్ర
- మండవ నాగేశ్వరరావు -స్వతంత్ర
- మెహర్ మనోహర్ -స్వతంత్ర

మొత్తం ఓటర్లు : 2,53,116
పురుషులు : 1,22,790
మహిళలు : 1,30,275

పాలకొల్లు - 15



నిమ్మల రామానాయుడు (టీడీపీ)
గుడాల శ్రీహరి గోపాలరావు (వైసీపీ)
కొలుకులూరి అర్జునరావు (కాంగ్రెస్)

- ఏలియా కొల్లాబత్తుల - బీఎస్పీ
- పోలిశెట్టి శివకృష్ణ - పిరమిడ్ పార్టీ
- బెజవాడ తులసీరావు -జైభారత్ నేషనల్ పార్టీ
- అనంత నాగభూషణం -స్వతంత్ర
- .కొటికలపూడి ప్రదీప్ -స్వతంత్ర
- జల్లా వాసు-స్వతంత్ర
- తానేటి చిన్నఅబ్బులు - స్వతంత్ర
- తెన్నేటి ప్రసాద్ - స్వతంత్ర
- నల్లి రాజేష్ - స్వతంత్ర
- పాలపర్తి జాన్సన్ - స్వతంత్ర
- వసంతాల డీవీ సురేష్ -స్వతంత్ర
- సలాది శ్రీరామమూర్తి-స్వతంత్ర

మొత్తం ఓటర్లు : 1,95,057
పురుషులు : 95,742
మహిళలు : 99,309

నరసాపురం - 11



బొమ్మిడి నాయకర్ (జనసేన)
ముదునూరి ప్రసాదరాజు (వైసీపీ)
కానూరి యుబికె ప్రసాద్ (కాంగ్రెస్)

- బందెల రాజేంద్ర ప్రసాద్ - బీఎస్పీ
- ఆకుల వెంకటస్వామి - భారత్ చైతన్య యువజన పార్టీ
- కొల్లి నాయకర్ - నవరంగ్ కాంగ్రెస్
- పాలెపు నాయకర్ - జాతీయ జనసేన పార్టీ
- పోతురాజు యాకోబు - జైభీమ్‌రావు భారత్ పార్టీ
- బుర్రా రామకృష్ణ - పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా
- కంచర్ల వెంకట రమేష్ - స్వతంత్ర
- గాది రవి - స్వతంత్ర

మొత్తం ఓటర్లు : 1,70,448
పురుషులు : 84,667
మహిళలు : 85,781

ఆచంట - 9



పితాని సత్యనారాయణ (టీడీపీ)
చెరుకువాడ శ్రీరంగనాథరాజు (వైసీపీ)
నెక్కంటి సత్యనారాయణ (కాంగ్రెస్)

- అలూరి చిన్నారావు - బీఎస్పీ
- కాకి శ్యాం కుమార్ - - జై బీమ్ రావ్ భారత్ పార్టీ
- వెలగల శ్రీనివాసరెడ్డి - జై బీమ్ రావ్ భారత్ పార్టీ
- రామోజు పూర్ణ చంద్రశేఖర్ - స్వతంత్ర
- సికిలే రత్నంరాజు - స్వతంత్ర
- అల్లాడి సూర్యబాస్కరరావు - జాతీయ చేతివృత్తుల

మొత్తం ఓటర్లు : 1.80, 017
పురుషులు : 88, 881
మహిళలు : 91,132

తాడేపల్లిగూడెం - 13



బొలిశెట్టి శ్రీనివాస్ (జనసేన)
కొట్టు సత్యనారాయణ (వైసీపీ)
మార్నిడి శేఖర్ (కాంగ్రెస్)

- పీఎస్ఆర్ కృష్ణ - జైభారత్ నేషనల్ పార్టీ
- బూసనబోయిన ఆంజనేయులు -జాతీయ జనసేన పార్టీ
- బొలిశెట్టి శ్రీనివాసరావు- నవరంగ కాంగ్రెస్ పార్టీ
- మరపట్ల రాజు - రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా
- మేకా వెంకటేశ్వరరావు- పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా
- ఉంగరాల పద్మ - స్వతంత్ర
- నడపన అచ్యుత కుమార్- స్వతంత్ర
- బొలిశెట్టి రాజేష్ - స్వతంత్ర
- లంకా ప్రసాద్ - స్వతంత్ర
- సిరివరపు సింహాచలం - స్వతంత్ర

మొత్తం ఓటర్లు : 2,14,985
పురుషులు : 1,04,871
మహిళలు : 1,10,104

తణుకు - 13



ఆరిమిల్లి రాధాకృష్ణ (టీడీపీ)
కారుమూరి నాగేశ్వరరావు (వైసీపీ)
కడలి రామారావు (కాంగ్రెసు)

- ఆకుమర్తి ధనుంజయ - బీఎస్పీ
- మామిడిశెట్టి మోహన్ - స్వతంత్ర
- కోడూరి మోహర్ చైతన్య - స్వతంత్ర
- రాపేటి రమణబాబు- స్వతంత్ర
- సాకా సురేష్ - జైభీమ్ రావ్ పార్టీ
- చిట్టూరి సత్యనారాయణ - స్వతంత్ర
- రామచంద్రరావు కుసంపూడి - స్వతంత్ర
- మురళీకృష్ణ సజ్జా - స్వతంత్ర
- కుమారి పుప్పాల - స్వతంత్ర
- కరుటూరి సుబ్బారావు - స్వతంత్ర

మొత్తం ఓటర్లు : 2,34,575
పురుషులు : 1,14,435
మహిళలు : 1,20,135

ఏలూరు పార్లమెంట్ - 13



పుట్టా మహేష్ కుమార్ (టీడీపీ)

- నిట్టా అఖిల్ ధరణీపాల్ - బీఎస్పీ
- అజయ్‌బాబు బోడా - నవరంగ్ కాంగ్రెస్ పార్టీ
- గొడుగుపాటి వీరరాఘవులు- పిరమిడ్ పార్టీ
- బైరబోయిన మాల్యాద్రి-భారత చైతన్య యువజన పార్టీ
- మెండెం సంతోష్ కుమార్ -లిబరేషన్ కాంగ్రెస్ పార్టీ
- రాజేశ్వరరావు కొంద్రు- భారతీయ జవాన్ కిసాన్ పార్టీ
- రుద్రపాక రత్నరావు - ఆంధ్రరాష్ట్ర ప్రజాసమితి
- అగస్టీన్ కొమ్మిన - స్వతంత్ర
- జీవదేవదయాకర్ కండవల్లి -స్వతంత్ర
- బొకినాల కోటేశ్వరరావు - స్వతంత్ర





కారుమూరి సునీల్ కుమార్ (వైసీపీ)
కావూరి లావణ్య (కాంగ్రెస్)



ఏలూరు - 13

- రతన్‌కాంత్ అందుగుల - బీఎస్పీ
- అల్లూరి సత్యనారాయణరాజు - పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా
- జోషిల ములగాల - జైభారత్ నేషనల్ పార్టీ
- మత్తే బాబి - రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా
- షేక్ హుస్సేన్ - రిఫార్మ్స్ పార్టీ ఆఫ్ ఇండియా
- జిల్లెలమూడి మహేశ్వరరావు - స్వతంత్ర
- తులసీరాం పోలిశెట్టి - స్వతంత్ర
- నల్లమెల్లి ప్రసన్నకుమార్ - స్వతంత్ర
- పిట్టా ధనుంజయకుమార్ - స్వతంత్ర
- మచ్చా పెదముసలనాయుడు - స్వతంత్ర
- రాజనాల శ్రీనివాసరావు - స్వతంత్ర



బడేటి రాధాకృష్ణయ్య (టీడీపీ)



బండి వెంకటేశ్వరరావు (సీపీఐ)
ఆళ్ళ కాళీకృష్ణ శ్రీనివాస్ (వైసీపీ)

మొత్తం ఓటర్లు :2,35,345
పురుషులు : 1,12,426
మహిళలు : 1,22,872
పోలింగ్ కేంద్రాలు : 213

ఉంగుటూరు - 12

- బుంగా ఏసు -బీఎస్పీ
- .పెద్దపూడి ధర్మరాజు -జాతీయ జనసేన పార్టీ
- పెరుమాళ్ల మురళీకృష్ణ - పిరమిడ్ పార్టీ
- .పొట్ల ధర్మరాజు -నవరంగ్ కాంగ్రెస్ పార్టీ
- నల్లమిల్లి శంకరరావు - స్వతంత్ర
- .నేకూరి ఆశీర్వాదం - స్వతంత్ర
- పుట్టా కుమార్ - స్వతంత్ర
- .పుప్పాల శ్రీనివాసరావు- స్వతంత్ర
- .బాతు నాగేశ్వరరావు - స్వతంత్ర



పత్సమట్ల ధర్మరాజు (జనసేన)
పుప్పాల శ్రీనివాస రావు (వైసీపీ)



పాతపాటి హరి కుమారరాజు (కాంగ్రెస్)

మొత్తం ఓటర్లు : 2,06,437
పురుషులు : 1,01,545
మహిళలు : 1,04,886

దెందులూరు - 15

- నేతల రమేష్‌బాబు - బీఎస్పీ
- చిలుకూరి ప్రభాకరరావు - జాతీయ జనసేన పార్టీ
- .ఆముదాలపల్లి ప్రసాద్ - పిరమిడ్ పార్టీ
- ఎ.అశోక్‌చౌదరి -స్వతంత్ర
- .అలగా రవికుమార్ - స్వతంత్ర
- .కొనకళ్ళ శ్రీనివాసరావు - స్వతంత్ర
- చెరుకూరి శ్రీరామమూర్తి - స్వతంత్ర
- శివరామ వరప్రసాద్ పెరిశెట్టి - స్వతంత్ర
- .నూతి నాగరాజు - స్వతంత్ర
- నూతి రవీంద్ర - స్వతంత్ర
- పచ్చిగొళ్ళ జాన్ ధర్మరాజు- స్వతంత్ర
- పల్లి రమేష్ - స్వతంత్ర



చింతమనేని ప్రభాకర్ (టీడీపీ)
కొఠారు అబ్బయ్య చౌదరి (వైసీపీ)



ఆలపాటి నరసింహమూర్తి కాంగ్రెస్

మొత్తం ఓటర్లు : 2,24,013
పురుషులు : 1,08,915
మహిళలు : 1,15,089
పోలింగ్ కేంద్రాలు : 239

పోలవరం - 12

- మడకం వెంకటేశ్వరావు - గోండ్వాన దండకారణ్య పార్టీ
- సరియం రామ్మోహన్ - సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ
- మొడియం శ్రీనివాసరావు - భారత ఆదివాసీ పార్టీ
- మడకం వెంకటేశ్వరావు -బహుజన సమాజ పార్టీ
- మంగమ్మ - యువతరం పార్టీ
- సరియం సూరమ్మ –స్వతంత్ర
- బాడిస బుజ్జిదొర --స్వతంత్ర
- కాక కృష్ణ –స్వతంత్ర
- మొడియం సూర్యచంద్రరావు -స్వతంత్ర



చిర్రి బాలరాజు (జనసేన)
తెల్లం రాజ్యలక్ష్మీ (వైసీపీ)



దువ్వెల సృజన (కాంగ్రెస్)

మొత్తం ఓటర్లు : 2,53,981
పురుషులు : 1,23,760
మహిళలు : 1,31,212
పోలింగ్ కేంద్రాలు : 284

నిడదవోలు - 12

- గుమ్మాపు చిత్రసేను - బీఎస్పీ
- కస్తూరి సత్యప్రసాద్ - ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్
- కొట్టియడ దుర్గ - జాతీయ జనసేన
- కంచర్ల దుర్గేష్ - నవరంగ్ కాంగ్రెస్
- పులమల వీరభద్రం - జైభారత్ నేషనల్ పార్టీ
- ముక్కామలవరప్రసాద్ - పిరమిడ్ పార్టీ
- అరిగెల సత్యవరప్రసాద్ - స్వతంత్ర
- వెంకటేశ్వరనాయుడు - స్వతంత్ర
- శ్రీనివాసనాయుడు గిద్దా - స్వతంత్ర



కందుల దుర్గేష్ (జనసేన)
జి.శ్రీనివాస నాయుడు (వైసీపీ)



పెద్దిరెడ్డి సుబ్బారావు (కాంగ్రెస్)

మొత్తం ఓటర్లు : 2,13,396
పురుషులు : 1,04,235
మహిళలు : 1,09,157

చింతలపూడి - 8

- లక్కపాం వెంకట చైతన్య బీఎస్పీ
- మొవ్వల ఎస్తేరు రాణి స్వతంత్ర
- కలపాల ప్రసాద్ స్వతంత్ర
- తొర్లపాటి శ్రీనివాసరావు స్వతంత్ర
- పచ్చిగుళ్ళ జాన్‌ధర్మరాజు స్వతంత్ర



సొంగా రోషన్ కుమార్ (టీడీపీ)
కంభం విజయ్ రాజు (వైసీపీ)



ఉన్నమట్ల ఎలీజా (కాంగ్రెస్)

మొత్తం ఓటర్లు : 2,73,069
పురుషులు : 1,34,295
మహిళలు : 1,38,733
పోలింగ్ కేంద్రాలు : 273

కొవ్వూరు - 11

- బొంతా శ్యాం రవిప్రకాష్ -లిబరేషన్ కాంగ్రెస్
- ముప్పిడి శేఖర్‌బాబు -నవరంగ కాంగ్రెస్
- శేఖర్‌బాబు కొయ్యా -రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్(సెక్యులర్)
- ఊబా శ్రీకాంత్- స్వతంత్ర
- ఆరుగొలను కమల - స్వతంత్ర
- .కొక్కిరిపాటి చినబాబు - స్వతంత్ర
- సుజయ్ ప్రవీణ్‌కుమార్ - స్వతంత్ర
- బొంతా కిషోర్ -స్వతంత్ర



ముప్పిడి వెంకటేశ్వర రావు (టీడీపీ)
తలారి వెంకట్రావు (వైసీపీ)



అరిగెల అరుణ కుమారి (కాంగ్రెస్)

మొత్తం ఓటర్లు : 1,83, 405
పురుషులు : 89,442
మహిళలు : 93,958

గోపాలపురం - 10

- సిర్రా భరత్ - బీఎస్పీ
- పెనుమాక వెంకటరత్నం - జాతీయ జనసేన
- బాతుల వేణు - ఆల్ ఇండియా పార్వర్డ్ బ్లాక్
- ములగాల శ్రీనివాసరావు - జై భారత్ నేషనల్ పార్టీ
- దొడ్డిగర్ల నాగార్జున - స్వతంత్ర
- ముక్కవల్లి వెంకటరమణ - స్వతంత్ర
- రాపాక హరీష్ - స్వతంత్ర



మద్దిపాటి వెంకట్రాజు (టీడీపీ)
తానేటి వనిత (వైసీపీ)



మార్టిన్ లూథర్ (కాంగ్రెస్)

మొత్తం ఓటర్లు : 2,42,763
పురుషులు : 1,18,965
మహిళలు : 1,23,793

పోలింగ్ బూత్‌లోకి పోలీసులైనా నో ఎంట్రీ..



సార్వత్రిక ఎన్నికలతో పాటు ఏ ఎన్నికలైన ప్రశాంతంగా జరగాలంటే పోలీసులదే ప్రధాన భూమిక. అభ్యర్థుల ప్రచారాలు, సభలు, ర్యాలీలకు వారి అనుమతులు తప్పనిసరి. పోలింగ్ రోజు ఓటర్లు ఓటు హక్కు ప్రశాంతంగా వినియోగించుకునేలా బందోబస్తు నిర్వహిస్తారు. అయితే పోలింగ్ కేంద్రలోకి వెళ్లేందుకు వారికి అనుమతి లేదు. పోలింగ్ జరుగుతున్న సమయంలో ఎలాంటి సమస్య వచ్చినా సాధ్యమైనంత వరకు కేంద్రంలోని ఎన్నికల అధికారి సిబ్బందితో ఆయా సమస్యలు పరిష్కరించుకుంటారు. శాంతిభద్రత సమస్య తలెత్తినప్పుడు ఎన్నికల అధికారి పిలిస్తే తప్ప ప్రత్యేక కారణం లేకుండా పోలీసులు పోలింగ్ బూత్‌లలోకి వెళ్లడానికి అనుమతిలేదు. పోటీ చేసే అభ్యర్థి అయినా, ఇంకా ముఖ్యమైన వ్యక్తి ఓటు వేసేందుకు వచ్చినా వారి భద్రత సిబ్బంది మాత్రం పోలింగ్ కేంద్రం బయటే ఆగాలి. ఎన్నికల విధుల్లో సిబ్బందికి కలిగించే ఏ పని కూడా ముఖ్యమంత్రి కానీ మంత్రులు కానీ వారి అనుచరులు కానీ చేయకూడదు. పోటీలో ఉన్న అభ్యర్థి జెడ్ ప్లస్ కేటగిరి రక్షణ ఉన్న వారి వెంట వచ్చే సిబ్బందిని పోలింగ్ కేంద్రంలోకి అనుమతించరు. మఫ్టీలో ఉన్న భద్రత సిబ్బంది ఒకరికి మాత్రమే అనుమతి ఉంటుంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల క్యాబినెట్ మంత్రులు, ఉప ముఖ్యమంత్రులకు భద్రతా సిబ్బంది ఉంటారు. వారు కూడా పోలింగ్ కేంద్రంలోపలకి వెళ్లకూడదు. పదవులు ఉన్న వారు పోలింగ్ కేంద్రంలో ఓటర్లను ప్రభావితం చేసేలా ప్రవర్తించరాదు. ఎలాంటి మాటలు, సైగలు చేసిన నేరంగా పరిగణిస్తారు. ఎన్నికల సంఘం అనుమతి పత్రం ఉంటేనే కేంద్రంలోకి అనుమతించాలి.

- గణపవరం

ఘనంగా శంకర జయంతి



కాశీవిశ్వేశ్వరుడికి లక్షపత్రి పూజ

పాలకొల్లు అర్బన్, మే 12 : జగద్గురువు ఆదిశంకరాచార్య జయంతి సందర్భంగా స్థానిక శంకర మఠంలో ఆదివారం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఈసందర్భంగా జగద్గురు శంకరాచార్యుని విగ్రహానికి ప్రత్యేక పూజలు చేశారు. వేద పండితులు మారేపల్లి పేరిశాస్త్రి ఆధ్వర్యంలో 11 మంది ఋత్విక్‌లు ప్రత్యేకంగా అన్నపూర్ణ సమేత కాశీ విశ్వేశ్వరునికి, ఏకవార రుద్రాభిషేకాం, సాయంత్రం లక్షపత్రి పూజలు నిర్వహించారు. అమ్మవారికి కుంకుమ పూజలు నిర్వహించారు.

మావుళ్ళమ్మ ఆలయంలో..



భీమవరం టౌన్,మే 12 : మావుళ్ళమ్మ ఆలయంలో శంకరజయంతి ఘనంగా నిర్వహించారు. ఆలయ ఉప అర్చకుడు కొడమంచిలి కొప్పేశ్వర రావు ఆధ్వర్యంలో శంకరాచార్యుల చిత్రపటం వద్ద పూజలు నిర్వహించారు. వేద పండితులు వేద పారాయణ చేశారు

గ్రామాల్లో ఎన్నికల పండుగ

ఆచంట, మే 12: సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లోనూ పండుగ వాతావరణం నెలకొంది. సంక్రాంతి పండుగ వలే వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఓటర్లతో ఆయా గ్రామాల్లో సందడి చేస్తున్నారు. హైదరాబాద్, బెంగళూరు, చెన్నై వంటి నగరాల నుంచి ఆదివారం ఉదయం పెద్ద ఎత్తు ఓటు వేసేందుకు తరలి వచ్చారు. దీంతో సంక్రాంతి పండుగ వలే ఎన్నికల పండుగ నెలకొంది.



చెస్ విజేతలతో నిర్వాహకులు

ఓపెన్ ర్యాపిడ్ చెస్ పోటీలు

భీమవరం అర్బన్, మే 12: ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఓపెన్ ర్యాపిడ్ చెస్ పోటీలు ఆదివారం శ్రీ కృష్ణదేవరాయ సాంస్కృతిక కేంద్రంలో జరిగాయి. ఈ పోటీలో గెలుపొందిన 50 మందికి శ్రీ కృష్ణదేవరాయ సాంస్కృతిక కేంద్రం కార్యదర్శి మెంటే పార్థసారథి బహుమతులను అందించారు. ఈ పోటీలలో గెలుపొందిన వారు జూన్ 4వ తేదీ నుంచి 9వ తేదీ వరకు భీమవరంలో జరిగే 5 లక్షల నగదు బహుమతులతో జరిగే ఇంటర్నేషనల్ ర్యాపిడ్ టోర్నమెంట్‌కి అర్హత సాధించారని జిల్లా చెస్ అసోసియేషన్ అధ్యక్షుడు మాదాసు కిషోర్ తెలిపారు. ఈ పోటీలలో జిల్లా నలుమూలల నుంచి సుమారు 200మంది పాల్గొన్నారన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ గనిరెడ్డి త్రినాథ్, స్టేట్ బ్యాంకు మేనేజర్ మూర్తి, అసోసియేషన్ సభ్యులు అల్లు శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఉత్తమ నాయకులను ఎన్నుకోవాలి

భీమవరం అర్బన్, మే 12: నేడు జరిగే సార్వత్రిక ఎన్నికల్లో ఓటు వేసే టప్పుడు గాంధీ తత్వాన్ని హింస, శాంతి విధానాలను అనుసరించే ప్రజాస్వామ్య వాదులను ఉత్తమ నాయకులను ఎన్నుకోవ్వాలని జిల్లా సర్వోదయ మండలి కార్యదర్శి ఇందుకూరి ప్రసాదరాజు అన్నారు. ప్రతి పౌరుడు తన విలువైన ఓటు హక్కును వినియోగించుకుని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

హైదరాబాద్ మీదుగా ప్రత్యేక రైలు

నరసాపురం, మే 12: ప్రయాణికుల రద్దీని పరిగణలోకి తీసుకుని సోమవారం రాత్రి నరసాపురం నుంచి హైదరాబాద్‌కు ప్రత్యేక రైలు నడుపుతున్నారు. 07169 నెంబర్‌తో రాత్రి 10.15 గంటలకు నరసాపురంలో బయలుదేరి మరోసటి రోజు ఉదయం 8.30కి కాచిగూడ చేరుకుంటుంది. అక్కడ నుంచి జడ్చర్ల, షాద్‌నగర్ మీదుగా ఉదయం 10.45కు మహబూబ్‌నగర్ చేరుకుంటుంది.పాలకొల్లు, భీమవరం, కైకలూరు, గుంటూరు మీదుగా ఈరైలు నడుస్తోంది.

విరిగిపడిన కొబ్బరి చెట్టు



పాలకోడేరు, మే 12: గొల్లలకోడేరు గ్రామంలోని తుమ్మలకుంటపాలెంలో పోలింగ్‌బూత్ వద్ద ఏర్పాటు చేసిన టెంట్‌పై ఈదురుగాలులకు ఓ కొబ్బరిచెట్టు విరిగిపడింది. సోమవారం ఓటింగ్ ప్రక్రియ జరగనున్న నేపథ్యంలో అధికారులు ఆ బూత్ వద్ద టెంట్లు ఏర్పాటు చేశారు. ఆదివారం మధ్యాహ్నం ఒక్కసారిగా మబ్బులుపట్టి బలమైన ఈదురుగాలులు వీయడంతో ఒక్కసారిగా కొబ్బరి చెట్టు కుప్పకూలి టెంటుపై పడింది. ఆ సమయంలో ఆ టెంటులో ఎవరు లేకపోవడంతో స్థానికులు ఊపిరిపీల్చుకున్నారు. ఈ చెట్టు పడటంతో పక్కనే ఉన్న విద్యుత్‌వైర్లు తెగిపడ్డాయి. టెంటు, టెంటులో ఉన్న కుర్చీలు కూడా ధ్వంసమయ్యాయి.

రెస్టారెంట్లు, మటన్ షాపుల కిటకిట

నరసాపురం, మే 12: అసలే ఆదివారం అందులోనూ ఎన్నికల తాయిలాలు ముట్టాయి, దీంతో ఆదివారం మార్కెట్‌లో సందడి కనిపించింది. ఏ దుకాణం వద్ద చూసినా రద్దీ దర్శనమిచ్చింది, ఇటు చేపల మార్కెట్‌లోనూ ఇదే సందడి, ఊహించని విధంగా కస్టమర్లు మార్కెట్‌కు పోటెత్తడంతో గంటల తరబడి నిరీక్షించాల్సి వచ్చింది. చేపలకు విపరీతమైన డిమాండ్ ఏర్పడింది. ఇక రెస్టారెంట్లల్లో ఇదే పరిస్థితి, ఉదయం,సాయంత్రం పూట అన్ని రెస్టారెంట్లలో కస్టమర్ల సందడి కనిపించింది. ఎక్కువగా పార్శిల్‌లకు డిమాండ్ ఎక్కువగా ఉండటంతో ఎక్కువ సేపు నిరీక్షించాల్సి వచ్చింది.

ట్రాక్టర్ ఢీకొని బాలిక మృతి



భీమవరం క్రైం, మే 12 : భీమవరం ఒకటవ పట్టణంలోని నాచువారి సెంటర్ సమీపంలో ఆదివారం ఉదయం ట్రాక్టర్ ఢీకొని 12ఏళ్ళ బాలిక మృతి చెందింది. వన్‌టౌన్ ఎస్‌ఐ ఎం.వెంకటేశ్వరరావు తెలిపిన వివరాలు ప్రకారం గునుపూడి గరువుపేటకు చెందిన దుండి జయరావు మున్సిపల్ ఎలక్ట్రిషియన్‌గా పనిచేస్తున్నాడు. అతనికి కుమారుడు, కుమార్తె ఉన్నారు. కుమార్తె పుష్పప్రియ (12) సెలవులు కావడంతో కరాటే నేర్చుకునేందుకు పార్క్ సమీపానికి రోజు వస్తుంది. రోజులాగానే ఆదివారం కూడా వస్తు ఉండటంతో తాడేరు వైపు నుంచి భీమవరం వైపు వస్తున్న ధాన్యం లోడు ట్రాక్టర్ బాలిక సైకిల్‌ను ఢీకొంది. ఈ ప్రమాదంలో బాలిక అక్కడికక్కడే మృతి చెందింది. పోలీసులు కేసు నమోదు చేశారు.









పాలకొల్లులో ఈవీఎంలు, వీవీప్యాట్‌లు తీసుకుంటున్న ఎన్నికల సిబ్బంది.. ఆకివీడులో ఈవీఎంలు, సామగ్రితో బస్సు దిగుతున్న ఎన్నికల సిబ్బంది.. భీమవరంలో కలెక్టర్, కేసీ చర్చలు.. పెంటపాడులో పోలింగ్ కేంద్రం వద్ద ఏర్పాటు చేసిన టెంట్

నేడే పోలింగ్

ఎన్నికల సామగ్రితో పోలింగ్ కేంద్రాలకు వెళ్లిన సిబ్బంది

పటిష్ఠ ఏర్పాట్లు, భారీ బందోబస్తు

ఆచంట నియోజకవర్గం

ఆచంట, మే 12: సార్వత్రిక ఎన్నికల నిమిత్తం ఆచంట నియోజకవర్గంలో సోమవారం జరిగే పోలింగ్‌కు ఏర్పాట్లు సర్వం సిద్ధం అయ్యాయి. ఆదివారం స్థానిక ఎంవీఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద పోలింగ్ సామగ్రి డిస్ట్రిబ్యూషన్ సెంటర్ నుంచి అధికారులు తమ పోలింగ్ సామగ్రిని సరి చూసుకుని వారికి కేటాయించిన పోలింగ్ స్టేషన్‌లకు ఆర్‌టీసీ ప్రైవేటు వాహనాల్లో భారీ బందోబస్తు మధ్య పోలింగ్ సామగ్రితో కేంద్రాలకు చేరుకున్నారు. ఉదయం 7 గంటల నుంచి డిస్ట్రిబ్యూషన్ కార్యక్రమం ప్రారంభమైందివ. అధికారులకు పూర్తి సామాగ్రిని అందించి వారి గమ్య స్థానాలకు తరలించినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి వి.స్వామి నాయుడు తెలిపారు.

పటిష్ట ఏర్పాట్లు.. ఆర్‌వో స్వామి నాయుడు

సార్వత్రిక ఎన్నికలు నేపథ్యంలో నియోజకవర్గంలో 187 పోలింగ్ కేంద్రాల్లో ప్రశాంతంగా ఎన్నికలు నిర్వహించేందుకు పటిష్ఠ ఏర్పాట్లు చేసినుట్ల ఆర్‌వో స్వామి నాయుడు తెలిపారు. నియోజకవర్గంలో 52 గ్రామాలకు గాను 180 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. మొత్తం 19 జోన్‌లుగా ఏర్పాటు చేసి 19 రూట్‌లను ఏర్పాటు చేశారు. సుమారు 70 వాహనాలు, ఆర్టీసీ, ప్రైవేటు స్కూలు బస్సులలో పోలింగ్ సామగ్రి తరలించినట్లు తెలిపారు. ఉదయం 7 నుంచి పోలింగ్ ప్రారంభం అయ్యి సాయంత్రం 6 గంటల వరకు జరుగుతుందన్నారు. లంక గ్రామాలకు వెళ్ళేందుకు గాను పడవలు ఏర్పాటు చేశారు.

భారీ బందోబస్తు..

నియోజకవర్గంలో ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు గాను భారీ పోలీసు బందోబస్తు ఏర్పాట్లు చేశారు. పెద్ద ఎత్తున కేంద్ర బలగాలు ఆచంటకు చేరుకున్నాయి. నాగాలాండ్, తమిళనాడు పోలీసులు ఆచంటకు బందోబస్తుకు వ చ్చారు. అన్ని పోలింగ్ కేంద్రాలు వద్ద కూడా పటిష్ఠ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని ఎస్‌ఐ ఎం. రాజ్ కుమార్ తెలిపారు.

లక్షా 80 వేల 17 మంది ఓటర్లు..

ఆచంట నియోజకవర్గంలో లక్షా 80 వేల 17 మంది సోమవారం జరిగే ఎన్నికల్లో తమ ఓటు హక్కును ఉపయోగించుకోవాల్సి ఉంది. వీరిలో పురుషులు 88 వేల 881 మంది, మహిళలు 91 వేల 132 మంది , ఇతరులు నలుగురు ఉండగా సీనియర్ సిటిజన్స్ ఓటర్లు 955 మంది, యంగ్ ఓటర్లు 4805 మంది ఉన్నారు.

పాలకొల్లు నియోజకవర్గం

పాలకొల్లు అర్బన్: పాలకొల్లు నియోజకవర్గ ఎన్నికలకు సంబంధించిన పోలింగ్ సిబ్బందికి సామగ్రిని స్థానిక ఏఎస్‌ఎన్‌ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆదివారం పంపిణీ చేశారు. రిటర్నింగ్ ఆఫీసర్ బి.శివనారాయణ రెడ్డి పర్యవేక్షణలో ఈకార్యక్రమం జరిగింది. నియోజకవర్గ పరిధిలో 190 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. అలాగే 190 మంది పోలింగ్ ఆఫీసర్లు, ఏపీవోలు 190 మందిని నియమించారు. అయితే విధులకు కొంత మంది హాజరు కాకున్నా, అనివార్య పరిస్థితులు ఉన్నా రిజర్వు సిబ్బందితో భర్తీ చేస్తామని ఆర్‌వో తెలిపారు. ఈవీఎంలు, వీవీప్యాట్, ఎన్నికల సామగ్రిని, సిబ్బందిని తరలించేందుకు 30 ప్రైవేటు బస్సులు, 16 ఆర్టీసీ బస్సులు సమకూర్చడం జరిగిందన్నారు. 1200 మంది పారామిలటరీ, 800 మంది పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని, ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ఓటర్లు, రాజకీయ పార్టీలు సహకరించాలని ఆర్‌వో విజ్ఞప్తి చేశారు. నియోజక వర్గంలో 1 రెవెన్యూ డివిజన్, 3 మండలాలు, ఒక మున్సిపాలిటీ ఉండగా వాటిలో రెవన్యూ గ్రామాలు 41, గ్రామ పంచాయతీలు 67 ఉన్నాయని తెలిపారు. పాలకొల్లు మండలంలో 41 కేంద్రాలలో 58 పోలింగ్ స్టేషన్లు, పాలకొల్లు పట్టణంలో 23 కేంద్రాలలో 49 పోలింగ్ స్టేషన్లు, పోడూరు మండలంలో 17 కేంద్రాలలో 26 పోలింగ్ స్టేషన్లు, యలమంచిలి మండలంలో 43 కేంద్రాలలో 57 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేయడం జరిగింది. మొత్తంగా 124కేంద్రాలలో 190 పోలింగ్ స్టేషన్లు ఉన్నాయి. 21 సెక్టార్లుగా విభజించి సెక్టార్ ఆఫీసర్లును (పోలిస్) నియమంచామన్నారు.



ఎన్నికల విధులకు పాలకొల్లు విచ్చేసిన పారా మిలిటరీ, సీఆర్‌పీఎఫ్ పోలీసులు



తాడేపల్లిగూడెంలో పోలీసు సిబ్బందికి సూచనలు

నరసాపురం నియోజకవర్గం

నరసాపురం టౌన్: నరసాపురంలో పోలింగ్ ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు పటిష్ఠ ఏర్పాట్లు చేపట్టినట్లు ఆర్డీవో అంబరీష్ చెప్పారు. ఆదివారం వైఎన్ కళాశాలలో 16 కౌంటర్ల ద్వారా ఎన్నికల సిబ్బందికి సామగ్రిని అందించారు. మొత్తం 1180 మంది సిబ్బంది పోలింగ్ విధుల్లో నియమించారు. వీర్ని 48 బస్సుల్లో తరలించారు. 16 రూట్లకు 16 సెక్టర్ అధికారుల్ని నియమించామన్నారు. 22 సమస్యాత్మక గ్రామాల్లో 169 మంది పోలీస్‌లను నియమించామన్నారు. కౌంటర్ రూమ్ ద్వారా ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షించి ప్రశాంతంగా ఎన్నికలు నిర్వహిస్తామన్నారు.

మొగల్తూరు: మొగల్తూరు మండలంలో 58 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. మండలంలో 58,328 ఓటర్లుండగా పురుషులు 29,676, మహిళలు 29052 మంది ఓటర్లు ఉన్నారు. ఎండను దృష్టిలో పెట్టుకుని పోలింగ్ కేంద్రాల వద్ద పందిరిలు, తాగునీరు, విద్యుత్ సదుపాయాలు, ప్రథమ చికిత్స కేంద్రాలు ఏర్పాటు చేశారు. నరసాపురం అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో 28 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు గుర్తించగా మొగల్తూరు మండలంలో శేరేపాలెం, ముత్యాలపల్లి, పేరుపాలెం నార్త్, కాళీపట్నం పడమర, కొత్తోట గ్రామాల్లో ఒక్కో సమస్యాత్మక కేంద్రాలుగా అధికారులు గుర్తించి ముందస్తు చర్యలు తీసుకున్నారు.

ఉండి నియోజకవర్గం

ఉండి:ఉండి నియోజకవర్గానికి సంబంధించి ఎన్నికల పోలింగ్‌ను సక్రమంగా నిర్వహించాలని జిల్లా కలెక్టరు సుమిత్‌కుమార్, పర్యవేక్షకులు ఎల్.నిర్మలరాజు, జాయింట్ కలెక్టరు, ఉండి ఆర్వో ప్రవీణ్ ఆదిత్య సూచించారు. ఆదివారం ఉండి నియోజకవర్గానికి సంబంధించి ఎన్నికల ఏర్పాట్ల ప్రక్రియను భీమవరంలోని ఎస్ఆర్‌కెఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో పర్యవేక్షించారు. ఉండి నియోజకవర్గంనకు సంబందించి ఉండి, కాళ్ల, ఆకివీడు, పాలకోడేరు మండలాలలకు పోలింగ్ సామాగ్రి తరలివెళ్లిందన్నారు. నియోజకవర్గంలో 238పోలింగ్ కేంద్రాలను ఏర్పాటుచేసినట్లు తెలిపారు. ఉండి మండలంలోని ఆయా పోలింగ్ కేంద్రాలను ఎంపీడీవో రవీంద్ర, ఈవోపిఆర్‌డి రామకృష్ణ, ఏఎస్ఐ సూర్యనారాయణలు పర్యవేక్షించారు. కాళ్ల మండలంలని పోలింగ్ కేంద్రాలను తహసీల్దారు శ్రీదేవి, ఇన్‌చార్జు ఎంపీడీవో రమేష్‌బాబులు పరిశీలించారు.

ఆకివీడు: ఆకివీడు మండలంలోని 66 కేంద్రాల్లో 59,970 ఓటర్లు ఓటు వినియోగించుకొనేందుకు సోమవారం పోలింగ్ నిర్వహణకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈవీఎంలు, వీవీ ప్యాట్ లను, పోలింగ్ సామాగ్రిని ఆఫీసర్లు, సిబ్బందితో ఆదివారం పోలింగ్ స్టేషన్లకు చేరుకున్నారు. మండలంలోని పెదకాపవరం, చినకాపవరం, కోళ్ళపర్రు, కుప్పనపూడి, చి నమ్మిల్లిపాడు, అయి-భీమవరం గ్రామాల్లో ఒక్కో బూత్‌తో పాటు ఆకివీడులోని జిల్లా పరిషత్ బాలురు ఉన్నత పాఠశాల, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, గొల్లావీధి, శివాలయం వీధిలోని పాఠశాలలను సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలుగా గు ర్తించారు. ఈ కేంద్రాలు దగ్గర ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తుగా ప్రత్యేక బలగాలు ఏర్పాటు చేశారు. ఎన్నికల అధికారులు సమస్యాత్మకు పోలింగ్ బూత్‌లను పరిశీలించారు. ఓటును ధైర్యంగా సద్వినియోగం చేసుకోవాలన్నారు.

తాడేపల్లిగూడెం నియోజకవర్గం

తాడేపల్లిగూడెం రూరల్: తాడేపల్లిగూడెం నియోజకవర్గ ఎన్నికల కోసం సర్వం సిద్ధం చేశారు. తాడేపల్లిగూడెం నియోజకవర్గంలో 209 పోలింగ్ స్టేషన్‌లకు గాను 2,14,985 మంది ఓటర్లలో 1,04871 మంది పురుషులు, 1,10,104 మంది స్త్రీలు, 10 మంది ఇతరులు ఓటుహక్కు వినియోగించుకునేందుకు ఏర్పాట్లు చేశారు. తాడేపల్లిగూడెంలోని జడ్పీ హైస్కూల్ ఆవరణలో పోలింగ్ సిబ్బందికి కిట్‌లను అందించారు. అక్కడి నుంచే బస్సుల్లో సిబ్బందికి కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు తరలించారు. నియోజకవర్గంలో 63 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించినట్లు రిటర్నింగ్ అధికారి కె. చెన్నయ్య వివరించారు.

కట్టుదిట్టమైన భద్రత

ఎన్నికల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీస్ సిబ్బంది చర్యలు తీసుకున్నారు. సుమారు 500 మంది పోలీస్ సిబ్బంది ఎన్నికల విధుల్లో భాగస్వాములవుతున్నారు. వారందరికీ స్థానిక మాగంటి కల్యాణ మండపం వద్ద పలు సూచనలు చేశారు. పోలింగ్ కేంద్రానికి 100 మీటర్ల దూరం నుంచి ఎవరినీ లోనికి అనుమతించవద్దని ఎక్కడా గొడవలు జరగకుండా నియంత్రించేందుకు చర్యలు తీసుకోవాలని సీఐలు రమేష్, సుబ్రహ్మణ్యం సూచించారు.

పెంటపాడు: మండలంలో సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా మొత్తం 60 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్టు తహసీల్దార్ సురేష్‌బాబు తెలిపారు. మండలంలో మొత్తం 56,742 మంది ఓటర్లు ఉన్నారని వీరిలో పురుషులు 27,899 మంది, స్త్రీలు 28,842 మంది, ఇతరులు 1 ఉన్నారన్నారు. సమస్యాత్మక కేంద్రాల్లో ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.

తణుకు నియోజకవర్గం

తణుకు: నియోజకవర్గంలోని పలు పోలింగ్ కేంద్రాలకు ఆదివారం తణుకులోని బాలుర ఉన్నత పాఠశాల ప్రాంగణం వద్ద ఎన్నికల సామగ్రి పంపిణీ చేశారు. 23 సెక్టార్లుగా విభజించారు. 233 పోలింగ్ స్టేషన్లకు సంబంధించి ఈవీఎంలు, వీవీప్యాట్‌లు పంపిణీ చేశారు. ఒక్కో పోలింగ్ స్టేషన్‌కు ఆరుగురు సిబ్బందిని నియమించారు. ఎన్నికల సామగ్రితో పాటు పోలింగ్ సిబ్బంది, ఆయా రూట్లకు కేటాయించిన బస్సులో పంపినట్టు రిటర్నింగ్ అధికారి బీవీ రమణ తెలిపారు.

ఇరగవరం: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో మండలంలోని 58 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్టు తహసీల్దార్ జయసూర్య కుమార్ తెలిపారు. ఈ ఎన్నికల్లో మొత్తం ఓటర్లు 53,029 మంది ఉండగా అందులో పురుషులు 26,357 మంది, స్త్రీలు 26,671 మంది, ఇతరులు ఒకరు ఉన్నారు. ఏడు సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి అక్కడ పోలింగ్ కేంద్రాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ఎన్నికల కమిషన్ ఈసారి క్యూఆర్ కోడ్‌తో ఓటర్ స్లిప్‌లు జారీ చేసిందని, ఆ కోడ్‌ను స్కాన్ చేస్తే వీవీ ప్యాట్, పోలింగ్ స్టేషన్‌తోపాటు అన్ని వివరాలు ఉంటాయన్నారు. ఉదయం 7 గంటలకు ప్రారంభమయ్యే పోలింగ్ సాయంత్రం 6 గంటల వరకు జరుగుతుందని, ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు.

భీమవరం నియోజకవర్గం

భీమవరం టౌన్: సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా భీమవరం నియోజకవర్గానికి సంబంధించి పోలింగ్ సామగ్రి తరలింపు ప్రశాంతంగా సాగింది. మధ్యలో వర్షం కురవటంతో కొంత ఇబ్బంది కలిగింది. ఉదయం అధికారులు ఈవీఎంలను, బ్యాలెట్ యూనిట్లను పోలింగ్ స్టేషన్‌ల వారీగా పీవోలకు అందించారు. వాటిని సంబంధిత సిబ్బంది పరిశీలించుకున్నారు. ఎటువంటి ఇబ్బందులు రాకుండా రిటర్నింగ్ అధికారి శ్రీనివాసులరాజు, ఎఆర్‌ఓలు పర్యవేక్షించారు. భీమవరం నియోజకవర్గానికి సంబంధించి 2,53,116 మంది ఓటర్లు ఉండగా అందులో 1,22,790 మంది పురుష ఓటర్లు, 1,30, 275 మంది మహిళా ఓటర్లు, ఇతరులు 51 మంది ఉన్నారు. వీరు ఓటు హక్కు వినియోగించుకునేందుకు 236 పోలింగ్ స్టేషన్‌లను ఏర్పాటు చేశారు. 21 సెక్టార్ల ద్వారా పోలింగ్ సిబ్బందిని, సామగ్రిని 21 వాహనాల్లో తరలించారు. ఈనియోజకవర్గంలో భోజన విషయంలో పర్యవేక్షణ సక్రమంగా లేకపోవటంతో ఉద్యోగులు కొంత ఇబ్బంది పడ్డారు. ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ సుమిత్ కుమర్ పర్యవేక్షించారు.









పోలింగ్ కేంద్రాలకు వెళ్ళవలసిన బస్సు డ్రైవర్లకు ఉండి ఎస్ఐ లక్ష్మణ్ సూచనలు.. తణుకులో పోలింగ్ సామగ్రితో సిబ్బంది.. నరసాపురంలో సిబ్బందికి సూచనలందిస్తున్న ఆర్డీవో అంబరీష్..ఉండిలో ఒక పోలింగ్ కేంద్రం వద్ద ఏర్పాట్లు

నర్సులకు నైటింగేల్ ఆదర్శం

భీమవరం క్రైం, మే 12 : ఫ్లోరెన్స్ నైటింగేల్ ఆదర్శమని, తాను ఉన్నత కుటుంబంలో జన్మించినా నర్సింగ్ వ్యవస్థను ఎన్నుకొని లక్షలాది మందికి నర్సుగా సేవలు అందించారని సెయింట్ మేరీస్ ఆసుపత్రి ఉపశమన కేంద్ర డైరెక్టర్ డాక్టర్ రేజ్జి, ఆసుపత్రి సూపరింటెండెంట్ సిస్టర్ అనిట్ అన్నారు. నైటింగేల్ జయంతిని శ్రీవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో సెయింట్ మేరీస్ ఆసుపత్రిలో ఆదివారం నిర్వహించారు. విశిష్టసేవలు అందిస్తున్న 9మంది నర్సులు, సిస్టర్లను సత్కరించారు. నిర్వాహకుడు చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ రోగుల పాలిట దైవస్వరూపంగా ఉండే నైటింగేల్ యుద్ధ సమయాలలో క్షతగాత్రులను వెతుక్కుంటూ వెళ్ళి వైద్యసేవలు అందించిన మహోన్నత మూర్తి అని అన్నారు. పట్టణ లయన్స్ క్లబ్ ఉపాధ్యక్షుడు నరహరిశెట్టి కృష్ణ మాట్లాడుతూ రోగుల పాలిట దేవత నైటింగేల్ అని అన్నారు.

తణుకు: సాహితీ సామ్రాజ్యం ఆధ్వర్యంలో నర్సుల దినోత్సవాన్ని ఆదివారం ప్రైవేటు ఆసుపత్రిలో సాహితీ సామ్రాజ్యం అధ్యక్షుడు తాడినాడ భాస్కరరావు నిర్వహించారు. నర్సులు ప్రేమకు ప్రతిరూపాలన్నారు. నర్సుల పాత్ర గణనీయం అనే అంశంపై సదస్సు నిర్వహించారు. పలువురు నర్సులను సన్మానించారు. డా. అచ్యుత రామయ్య, ప్రదీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అతిరాత్ర మహా యాగానికి ఏర్పాట్లు పూర్తి



భీమవరం టౌన్, మే 12: ఈనెల 15 నుంచి 25వ తేదీ వరకు భీమవరం డీఎన్నార్ కళాశాలలోని గన్నాబత్తుల వారి మైదానంలో జరగనున్న అతిరాత్ర మహా యాగం ఏర్పాట్లు పూర్తి అయ్యాయని యజ్ఞ పర్యవేక్షకులు చెరుకువాడ రంగసాయి, నడింపల్లి బంగార్రాజు, కంతేటి వెంకటరాజు తెలిపారు. వేద పండితులు, ఋత్వికులు 11 రోజులపాటు యాగ నిర్వహణలో పాల్గొంటున్నారని అన్నారు. యజ్ఞ కర్త జంధ్యాల శ్రీనివాస సుబ్రహ్మణ్య శర్మ ఆధ్వర్యంలో గజల్ శ్రీనివాస్ నేతృత్వంలో డీఎన్నార్ కళాశాల యాజమాన్యం సహకారంతో ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నామని, ప్రతి రోజూ శివ కల్యాణం, కోటి గాయత్రీ జపం, తదితర కార్యక్రమాలు జరపడానికి ఏర్పాట్లు పూర్తి అయ్యాయని తెలిపారు. 11 రోజులు కూడా అన్న ప్రసాదం, తీర్థ ప్రసాదాలు భక్తులకు అందజేస్తామని తెలిపారు. శ్రీనివాస సుబ్రహ్మణ్య శర్మ మాట్లాడుతూ జిల్లాలో ఎక్కడా కూడా ఇటువంటి యజ్ఞ యాగం జరగలేదని, 25న పుత్రకామేష్ఠి యాగం జరుగుతుందని, 15న ఉదయం 7-45 గంటలకు ఈ యాగం ప్రారంభమవుతుందని తెలిపారు. కార్యక్రమంలో పట్టణ లయన్స్ క్లబ్ ఉపాధ్యక్షుడు నరహరి శెట్టి కృష్ణ, విశ్వనాథ్ రాజు, పెన్మత్స సత్యనారాయణ రాజు, డి.అప్పలరాజు, రామ సీత పాల్గొన్నారు.

అధికారుల తనిఖీలు ఎక్కడ ?

భీమవరం, మే 12 (ఆంధ్రజ్యోతి): ఎన్నికలలో నగదు పంపిణీ చేయకుండా అధికారులు తనిఖీలు నిర్వహించేవారు. ఈసారి పూర్తిగా చేతులెత్తేసినట్టు కనిపించింది. ఒక్క ఉండిలోనే కాస్త హడావుడి సాగింది. మిగతా చోట్ల పెద్దగా పట్టించుకోలేదు. ఓటర్లకు అభ్యర్థులు సునాయాసంగా సొమ్ములు పంపిణీ చేయగలిగారు. కొందరు ఓటర్లకు అభ్యర్థులు సొమ్ములు అందజేయడపోవడంతో నియోజకవర్గాలలో పెద్ద చర్చగా మారింది. పాలకొల్లు, ఉండి నియోజకవర్గాలలో ఓటర్లను పార్టీల వారీగా ముందుగానే విభజించారు. కొందరు అభ్యర్థులు ప్రత్యర్థి ఓటర్లకు సొమ్ములు ఇవ్వలేదు. ఇది స్థానిక నాయకత్వానికి పెద్ద ఇబ్బందిగా మారింది. క్షేత్రస్థాయిలో నాయకులు కొంత సొమ్మును నొక్కేశారన్న సమాచారం అభ్యర్థులకు చేరింది. ఎన్నికల సమయంలో అటువంటి నాయకులను ఏమీ చేయలేక అభ్యర్థులు మౌనం పాటించారు.

మార్పుతో కూటమి ధీమా

ఓటర్లలో ఈసారి మార్పు కనిపిస్తుంది. సంక్షేమంతోపాటు అభివృద్ధికి ఓటు వేయాలన్నా ఆంకాంక్షతో ఓటర్లు ఉన్నారు. అదే ఇప్పుడు కూటమి అభ్యర్థుల ఆత్మవిశ్వాసాన్ని పెంచింది. జిల్లాలోని ఏడు నియోజకవర్గాలలోనూ గెలుపు తమదేనన్న ధీమాతో ఉన్నారు. ఓటర్ల నుంచి కూడా అటువంటి స్పందనే రావడంతో కూటమిలో జోష్ నెలకొంది. ప్రచారం ముగిసిన తరువాత ఆదివారం అంతా అభ్యర్థులు ఏజెంట్ల నియామకంలో తలమునకలయ్యారు. ఏజెంట్లను ఏర్పాటు చేశారు. ప్రతీ పోలింగ్ బూత్‌కు ఎన్నికల ఖర్చు కోసం ప్రధాన పార్టీలు ఆర్థిక వనరులను సమకూర్చాయి. వాస్తవానికి అధికార పార్టీ ఓటర్లకు పెద్ద మొత్తంలో కానుకలు ఇచ్చి ఓటర్లను ఆకర్షిస్తారని అంతా అనుకున్నారు. కానీ పంపిణీ విషయానికి వచ్చేసరికి అధికార పార్టీ అభ్యర్థులు తుస్సు మనిపించారు. అదే ఇప్పుడు ప్రజలలో చర్చగా మారింది. మొత్తంపైనా ఎన్నిక రోజు రానే వచ్చింది. ప్రధాన పార్టీల అభ్యర్థులంతా తమదే గెలుపు అనే ధీమాలో ఉన్నారు.

ట్రావెల్ బస్సు ఢీకొని రెండేళ్ల చిన్నారి మృతి





ప్రమాదానికి కారణమైన బస్సు
మృతి చెందిన సిద్ధు(2)(ఫైల్ ఫొటో)

నల్లజర్ల, మే 12: నల్లజర్ల ప్రియాంక కన్వెక్షన్ సమీపంలో ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ద్వారకాతిరుమల మండలం గుణ్ణంపల్లి గ్రామానికి చెందిన గోన్నూరి రాజు, మరియమ్మ దంపతుల కుమారుడు సిద్దూ(2)మృతి చెందాడు. వివరాలిలా ఉన్నాయి.. రాజు దంపతులు సిద్దూ తీసుకుని దూబచర్లలోని బంధువుల ఇంట శుభ కార్యక్రమానికి వచ్చారు. వారితో పాటు రాజు సోదరుడు సూర్యచంద్రరావు కూడా వచ్చాడు. నల్లజర్ల బస్టాండ్‌లో తమ బంధువులను కలిసేందుకు సిద్దూను బైక్ ఎక్కించుకుని దూబచర్ల నుంచి వస్తుండగా నల్లజర్లలో ప్రియాంక కన్వెక్షన్ హల్ వద్ద సర్వీస్ రోడ్డులోకి వెళ్లే క్రమంలో వెనుక నుంచి ప్రైవేటు ట్రావెల్ బస్సు ఢీకొట్టింది. ఈ ఘటనలో సిద్దూ అక్కడికక్కడే మృతి చెందగా సూర్యచంద్రరావు తీవ్ర గాయాలు కావడంతో ఏలూరు ఆసుపత్రికి తరలించారు.